స్త్రీ, పురుషులేనా? 'ఇతరులు' కాలమ్ లేదేం?

- పోలీసు ఉద్యోగాల్లో ట్రాన్స్‌జెండర్ కాలం లేకపోవడంపై పిటిషన్
- ట్రాన్స్‌జెండర్ల దరఖాస్తులు తీసుకోవాలని హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చేపట్టిన పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగాల దరఖాస్తు ప్రక్రియలో కేవలం స్త్రీ, పురుష అని తప్ప ఇతరులు (ట్రాన్స్‌జెండర్ తదితర) కాలమ్ లేకపోవడాన్ని హైకోర్టు ప్రశ్నించింది. పోలీసు ఉద్యోగాలకు ట్రాన్స్‌జెండర్ల దరఖాస్తులు సైతం స్వీకరించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు జారీచేసిన నోటిఫికేషన్ నెంబర్ 189, 225లలో ట్రాన్స్‌జెండర్లను పరిగణనలోకి తీసుకోకపోవడం చెల్లదని పేర్కొంటూ సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం కుడకుడకు చెందిన డి.తన్మశ్రీ మరికొంతమంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఎల్.రవిచందర్.. ట్రాన్స్‌జెండర్లకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, సమాంతర రిజర్వేషన్లు కల్పించాలంటూ ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిన సంగతి గుర్తుచేశారు. వాదనలు విన్న ధర్మాసనం.. దరఖాస్తుల్లో స్త్రీ, పురుష కాలాలు తప్ప 'ఇతరులు' అనే కాలమ్ ఎందుకు లేదని బోర్డును ప్రశ్నించింది. గతంలో జస్టిస్ ఉజ్జల్ భుయాన్ (ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తి) తెలంగాణ హైకోర్టు సీజేగా ఉన్నప్పుడు ట్రాన్స్‌జెండర్లకు సమాన అవకాశాలు ఉండాలన్న తీర్పు జారీచేశారని.. దాని ప్రకారం ప్రభుత్వం ఇప్పటికీ మార్గదర్శకాలు ఎందుకు జారీచేయలేదని ప్రశ్నించింది. సమాజంలో కేవలం రెండు లింగాలు (స్త్రీ, పురుష) మాత్రమే ఉంటాయన్న మూస ధోరణి నుంచి బయటపడాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు తరఫున న్యాయవాది రాజశేఖర్ రెడ్డి వాదిస్తూ.. దరఖాస్తుల చివరి గడువు ఇంకా పూర్తికాలేదని.. ఈనెల 16 వరకూ సమయం ఉందని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. పోలీసు ఉద్యోగాలకు ట్రాన్స్‌జెండర్ల దరఖాస్తులు స్వీకరించాలని స్పష్టంచేసింది. ఆన్‌లైన్ పోర్టల్‌లో ట్రాన్స్‌జెండర్ కాలమ్ లేకపోతే భౌతికంగానైనా సరే వారి అప్లికేషన్లు స్వీకరించి, రశీదు ఇవ్వాలని బోర్డుకు ఆదేశాలు జారీచేసింది. దీనిపై వివరణ కోరుతూ.. హోంశాఖ, డీజీపీ, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 16కు వాయిదా వేసింది.

పోలీసు ఉద్యోగాల దరఖాస్తు గడువు పొడిగింపు

- ఈనెల 16 సాయంత్రం వరకు దరఖాస్తులకు అవకాశం

హైదరాబాద్, సెప్టెంబరు8(ఆంధ్రజ్యోతి) : పోలీసు రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ గడువును పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు పొడిగించింది. పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా ఈనెల 16వ తేది సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని బోర్డు చైర్మన్ వీవీ శ్రీనివాసరావు ప్రకటించారు. పోలీసు శాఖలో నియామకాలకు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు జూన్ 29న వేర్వేరుగా నాలుగు నోటిఫికేషన్లు జారీ చేసింది. పోలీసు, స్పెషల్ పోలీసు, అగ్నిమాపక, జైళ్ల శాఖలకు సంబంధించి 7,437 పోస్టులను భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ పోస్టులకు ఇప్పటిదాకా 3,38,336మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో మహిళలు 25శాతం ఉన్నారని బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. కాగా, ఈ దరఖాస్తు చేసిన వారిలో 2,88,530 మంది రుసుము చెల్లించి తదుపరి దశకు చేరుకున్నారని, వారిలో 2,76,085మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తులను పూర్తిగా సమర్పించారని, వీరంతా 3,80,762 వేర్వేరు పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. తొలిసారిగా చేపట్టిన ఆధార్ ధృవీకరణ ప్రక్రియ 95 శాతం పూర్తి అయ్యిందని ఆయన పేర్కొన్నారు. చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా అభ్యర్థులు వేగంగా దరఖాస్తులను సమర్పించాలని ఆయన సూచించారు.

తొలిరోజు ఇన్ సర్వీస్ టెట్‌కు 89 శాతం మంది టీచర్లు హాజరు

హైదరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సర్వీసులో ఉన్న టీచర్ల కోసం రెండురోజుల పాటు నిర్వహించనున్న తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టీజీ టెట్)కు తొలిరోజు(మంగళవారం) 89 శాతం మంది హాజరయినట్లు టీజీ టెట్(ఇన్ సర్వీస్ టీచర్స్)-2026 కన్వీనర్, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 22 కేంద్రాల్లో ఉదయం జరిగిన పేపర్-1 పరీక్షకు 5,964 మంది ఉపాధ్యాయులకు గాను 4,942 మంది హాజరు కాగా... 1,022 మంది గైర్హాజరు అయ్యారని, 82.86 శాతం హాజరు నమోదయిందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 41 కేంద్రాల్లో జరిగిన పేపర్-2 పరీక్షకు 15,074 మందికి గాను 13,781 మంది హాజరయ్యారు. 1,293 మంది గైర్హాజరు కాగా... హాజరు 91.42 శాతంగా రికార్డయింది. రెండు పేపర్లకు 21,038 మందికి గానూ 18,723 మంది హాజరవగా 2,315 మంది టీచర్లు గైర్హాజరయ్యారు. ఇక బుధవారం 8 జిల్లాల్లోని 14 కేంద్రాల్లో మధ్యాహ్నం ఒక పరీక్ష ఉందని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రంలోకి మధ్యాహ్నం 1.50 గంటల్లోపు చేరుకోవాలని, ఆ తర్వాత వచ్చే అభ్యర్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు.

ఓయూ స్నాతకోత్సవంలో గవర్నర్ శుక్లా, తదితరులు

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

- యువతకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపు
- ఏఐని సరైన రీతిలో వినియోగించుకోవాలి : కృష్ణ ఎల్లా

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు8 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్య రహిత భారతదేశ నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం చాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. యువత ఉద్యోగాలు చేసే వారిగా కాకుండా ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన ఉస్మానియా యూనివర్సిటీ 85వ స్నాతకోత్సవం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 640 మంది పీహెచ్‌డీ పట్టాలు, 71 మందికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ ఏఐ, ఆటోమేషన్, డిజిటల్ టెక్నాలజీపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా మాట్లాడుతూ... ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను యువత మరింత సృజనాత్మకంగా, ఉత్సాదకంగా వినియోగించాలని సూచించారు.

ఫీజు బకాయిలపై జోక్యం చేసుకోండి

- గవర్నర్‌కు రాంచందర్‌రావు వినతి

హైదరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల అంశంపై జోక్యం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరారు. ఈ మేరకు గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రాంచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ' విద్యా వ్యవస్థను కాపాడేందుకు ఫీజు బకాయిలను విడుదల చేసేలా ప్రభుత్వానికి తగిన సలహా ఇవ్వాలని గవర్నర్‌ను కోరాం. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు' అని వివరించారు. అసెంబ్లీలో ఫీజు బకాయిలపై ప్రత్యేక చర్చ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ బియ్యం ఎగుమతులను పెంచండి

- ఫిలిప్పీన్స్ వ్యవసాయ కార్యదర్శికి మంత్రి ఉత్తమ్ వినతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ నుంచి బియ్యం ఎగుమతులను పెంచాలని ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఆ దేశ క్యాబినెట్ సభ్యుడు ఫ్రాన్సిస్కో పి. టు లారెల్ జూనియర్‌ను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి కోరారు. మంగళవారం న్యూఢిల్లీలో లారెల్‌తో ఉత్తమ్ సమావేశమయ్యారు. భారీ పరిమాణంలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేసే సామర్థ్యం, ఆధునిక రైస్ మిల్లింగ్ వ్యవస్థ, అవసరమైన అనుభవం తెలంగాణకు ఉన్నాయని వివరించారు. కాగా, తెలంగాణ నుంచి మరింత పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని లారెల్ తెలిపారు. ఇందుకోసం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఇరువురు నేతలు నిర్ణయించారు.తెలంగాణ నుంచి మాంసం ఉత్పత్తులు, విత్తనాలను కొనుగోలు చేయడంపైనా లారెల్ ఆసక్తి వ్యక్తం చేశారు. దీనిని ఉత్తమ్ స్వాగతించారు.

దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ 'ఓబీసీ హక్కుల గర్జన'

- తెలంగాణలో లక్ష మందితో భారీ సభ : వీహెచ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : జాతీయ కుల గణనలో ఓబీసీలను పూర్తి స్థాయిలో లెక్కించడంతోపాటు ప్రతి ఓబీసీ కులాన్ని ప్రత్యేకంగా నమోదు చేసి సరైన 'క్యాస్ట్ లిస్టింగ్ కోడ్స్' కేటాయించాలనే ప్రధాన డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ 100 రోజుల దేశవ్యాప్త ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఏఐసీసీ ఆధ్వర్యంలో ఓబీసీ హక్కుల గర్జన పేరుతో ఈ ఉద్యమాన్ని న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు(వీహెచ్) మాట్లాడుతూ.. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన కులగణన సామాజిక న్యాయం దిశగా చరిత్రాత్మక అడుగని కొనియాడారు. ఓబీసీల హక్కులు, కుల గణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు లక్ష మందితో భారీసభ నిర్వహించనున్నట్లు వి. హనుమంతరావు ప్రకటించారు.

గణేశ్ మండపాల నమోదు తప్పనిసరి: సజ్జనార్

- ఆన్‌లైన్ పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): గణేశ్ మండపాల వివరాలను ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తుగానే ఆన్‌లైన్ ద్వారా నమోదు (ఇంటిమేషన్) చేసుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం ప్రకటించారు. పోలీస్ పోర్టల్ డాట్ టీఎస్‌పోలీస్ డాట్ జీవోవీ డాట్ ఇన్ ను సందర్శించి నిర్వాహకులు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. మండపాలు, నిమజ్జన వివరాలు ముందుగా తెలిస్తే ఆయా ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేసేందుకు వీలవుతుందని సీపీ తెలిపారు.

బొగ్గంతా తెలంగాణ వెలుగులకే

- రాష్ట్ర విద్యుత్ అవసరాలకే 90 శాతం సరఫరా : సింగరేణి

హైదరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు అవసరాలు పెరుగుతున్న వేళ స్వరాష్ట్రమైన తెలంగాణకు అండగా నిలుస్తున్నట్లు సింగరేణి తెలిపింది. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో దేశంలోని పలు విద్యుత్ సంస్థలు సింగరేణి వైపు చూస్తూ.. తమకూ బొగ్గు సరఫరా చేయాలని కోరుతున్నా తెలంగాణ విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యమని పేర్కొంది. విద్యుత్ రంగానికి సరఫరా చేస్తున్న ప్రతీ పది టన్నుల బొగ్గులో 9 టన్నులు తెలంగాణలోని విద్యుత్ కేంద్రాలకే చేరుతున్నదని వివరించింది. గత నెలలో (ఆగస్టులో) సింగరేణి 40,51,312 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయగా 36,25,937 టన్నుల బొగ్గు (90శాతం)ను రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలకు రవాణా చేసినట్లు వెల్లడించింది. కాగా, ఒడిశాలో సింగరేణి సంస్థ ఉత్పత్తిని ప్రారంభించిన నైనీ బొగ్గు గని నుంచి కూడా బొగ్గును స్వరాష్ట్రానికి తరలిస్తోంది. సింగరేణి, యాదాద్రి విద్యుత్ కేంద్రాలకు ఇప్పటికే బొగ్గును సరఫరా చేసింది.

రైతుల మరణాల నమోదుకు గ్రీన్‌సిగ్నల్

- రైతుబీమా పోర్టల్‌ను మళ్లీ తెరిచిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆగస్టు 14 నుంచి మరణాల నమోదుకు ఆదేశాలు
- పరిహారం ఎలా చెల్లిస్తారనేది తర్వాత నిర్ణయం
- ఇప్పటివరకైతే రెన్యువల్ ప్రీమియం చెల్లించని ప్రభుత్వం

హైదరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైతు బీమా పథకం ఆగస్టు 13వ తేదీకి ముగిసిన నేపథ్యంలో.. ఆగస్టు 14 నుంచి రైతు మరణాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు.. మంగళవారం (సెప్టెంబరు 8 వ తేదీ) నుంచి రైతుబీమా పోర్టల్‌ను తిరిగి తెరిచింది. క్షేత్రస్థాయిలో ఉన్న వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈవో), మండల వ్యవసాయ అధికారుల(ఏవో)కు సర్క్యులర్ పంపించింది. ఈ నేపథ్యంలో.. ఏఈవోలు గతంలో మాదిరిగానే మరణించిన రైతుల వివరాలు నమోదు చేయనున్నారు. కేవలం రైతు కుటుంబాలకే కాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కుటుంబాలకూ సామూహిక బీమా పథకాన్ని అమలుచేయాలని రాష్ట్ర ప్రభు త్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఇందుకు సంబంధించిన విధివిధానాలేవీ ఇంతవరకూ ఖరారు కాలేదు. అయితే నవంబరు 19 తేదీ నుంచి అమలుచేస్తారనే చర్చ ప్రభుత్వవర్గాల్లో నడుస్తోంది. ఎలాగూ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుచేస్తే.. రైతు కుటుంబాలు కూడా అందులోనే కలుస్తాయనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుబీమా పథకాన్ని గత నెలలో నిలిపివేసింది. 2026-27 సంవత్సరానికి సంబంధించి రెన్యువల్ ప్రీమియంను సైతం చెల్లించలేదు. గత బడ్జెట్‌లో కూడా నిధులు కేటాయించలేదు. దీంతో ఆగస్టు 14 నుంచి రాష్ట్రంలో రైతు బీమా పథకం నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలులోకి తీసుకరాకముందే... రైతుబీమా పథకాన్ని నిలిపివేసిందనే విమర్శలు వెల్లువెత్తాయి. ఆగస్టు 15న.. 'రైతుబీమా బంద్' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. అప్పటి నుంచి దీనిపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో రైతుబీమా పథకంలో ఉన్న మార్గదర్శకాలకు అనుగుణంగా రైతు మరణాలను నమోదుచేయాలని మంగళవారం సూచించింది. మరణించిన రైతుకు 2025-26 పాలసీ సంవత్సరానికి చెల్లుబాటయ్యే 'ఎల్‌ఐసీ- ఐడీ' ఉండాలని.. 2026- 27 పాలసీ సంవత్సరానికి బీమా కవరేజీకి అర్హుడై ఉండాలని సూచించింది. అంటే సదరు రైతు 14 ఆగస్టు 1967 నుంచి 14 ఆగస్టు 2008 మధ్యకాలంలో జన్మించి ఉండాలి. అంటే 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్కుడై ఉండాలి. నమోదైన వివరాలను డివిజన్ స్థాయిలో, జిల్లాస్థాయిలో ప్రతిరోజు సమీక్షించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు సూచించింది. జిల్లా వ్యవసాయ అధికారులు రైతుల మరణాల నమోదు పురోగతిని నిత్యం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీచేసింది.

చెల్లింపు ఎలా?

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ ఎల్‌ఐసీతో ఒప్పందం కుదుర్చుకొని రైతుబీమా పథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. మరణించిన రైతు కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం చెల్లించింది. కానీ.. ఇప్పుడు ఎల్‌ఐసీతో అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించలేదు. వార్షిక బీమా ప్రీమియంగానీ, త్రైమాసిక ప్రీమియంగానీ చెల్లించలేదు. దీంతో పరిహారం ఎలా చెల్లిస్తుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవేళ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేస్తే వీటిని అందులో కలిపేస్తారా? లేకపోతే రాష్ట్ర సాధారణ బడ్జెట్ నుంచి రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తారా? అనే చర్చ వ్యవసాయశాఖ వర్గాల్లో నడుస్తోంది.

అక్రమ మాదక ద్రవ్యాల తయారీకి చెక్

- రసాయనాల కొనుగోలు, వినియోగంపై ఈగల్ నజర్
- రాష్ట్రవ్యాప్తంగా 83 పరిశ్రమల్లో తనిఖీలు

హైదరాబాద్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): అక్రమ మాదకద్రవ్యాల తయారీకి అవసరమైన రసాయనాలు అక్రమార్కులకు అందకుండా చూసే క్రమంలో ఈగల్ ఫోర్స్, టీ సేఫ్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజుల పాటు 83 పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించారు. నియంత్రిత రసాయనాల కొనుగోలు, అమ్మకాలు, నిల్వలు, వినియోగం, రవాణాకు సంబంధించిన రికార్డులను పరిశీలించి.. అక్రమ మాదక ద్రవ్యాల తయారీకి మళ్లించే అవకాశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. సంయుక్త తనిఖీలకు ముందు ఈనెల ఒకటో తేదీన ఈగల్ ఫోర్స్ ప్రధాన కార్యాలయంలో టీ సేఫ్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఎక్సైజ్, కేంద్ర నిఘా సంస్థల అధికారులు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సంయుక్త తనిఖీలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. తనిఖీలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో పది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్ నేతృత్వంలో ఐదు రోజులు మెదక్, నల్గొండ, కామారెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, భువనగిరి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 83 సంస్థలను అధికారులు పరిశీలించారు. చట్టబద్ధమైన పారిశ్రామిక, ఔషధ అవసరాలకు ఉపయోగించే రసాయనాలు అక్రమ మాదకద్రవ్యాల తయారీ ముఠాలకు మళ్లకుండా నిరోధించడమే ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యమని ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య తెలిపారు.

అసెంబ్లీ ప్రాంగణంలో ఐఏఎస్ పీఏ ఆకస్మిక మరణం

- సీపీఆర్ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి
- ఆస్పత్రికి తరలించినా దక్కని ప్రాణం

హైదరాబాద్/ మెదక్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ప్రాంగణంలో ఇంధన శాఖ స్పెషల్ సీఎస్ నవీన్ మిత్తల్ వ్యక్తిగత కార్యదర్శి (పీఏ) రాజు (51) మంగళవారం ఆకస్మికంగా మరణించారు. శాసనసభ సమావేశాలు ప్రారంభమైన అనంతరం అక్కడ విధి నిర్వహణలో ఉన్న రాజు.. ఒక్కసారిగా అస్వస్థతకు గురై కుప్పకూలారు. అంతకుముందే కొంత ఇబ్బందిగా ఉందంటూ తోటి ఉద్యోగులకు తెలిపినట్లు సమాచారం. గమనించిన వెంటనే ప్రాంగణంలోని వైద్యులతో పాటు మంత్రి వాకిటి శ్రీహరి రాజుకు సీపీఆర్ చేసి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజు రామచంద్రాపురం సమీపంలోని బీహెచ్‌ఈఎల్‌లో నివాసముంటూ రోజూ విధులకు వచ్చేవారని, గతంలోనూ పలువురు ప్రిన్సిపల్ సెక్రటరీల వద్ద పీఏగా పనిచేశారని సహచరులు తెలిపారు.

గుండెపోటుతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కన్నుమూత

మెదక్ జిల్లా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ క్వార్టర్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆనందం (54) తూప్రాన్ చెక్‌పోస్టు వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తుండగా హఠాత్తుగా ఛాతీలో నొప్పితో కుప్పకూలారు. వెంటనే తోటి ఉద్యోగులు ఆయన్ను తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ ఈసీజీ తీస్తున్న సమయంలో పరిస్థితి విషమించడంతో ఆస్పత్రి సిబ్బంది సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు శ్రమించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మేడ్చల్‌లోని మెడినోవా ఆస్పత్రికి తరలించగా, ఆనందం అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా మల్కాపూర్ గ్రామానికి చెందిన ఆనందం మృతి పట్ల జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం మల్కాపూర్‌లో అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

రూ. 18 వేల వేతనం ఇవ్వాలి!

- ఈఎస్‌ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలి: ఆశావర్కర్లు
- చలో అసెంబ్లీ కార్యక్రమం ఉద్రిక్తం.. అడ్డుకున్న పోలీసులు

ఇందిరాపార్కు చౌరస్తాలో బైఠాయించిన ఆశావర్కర్లు

కవాడిగూడ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం.. నెలకు రూ. 18 వేల కనీస వేతనం చెల్లించాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. ఇఎస్ఐ, పీఎఫ్ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ మంగళవారం ఆశావర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో అసెంబ్లీ' తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఆశావర్కర్లు హైదరాబాద్ ఇందిరాపార్కు చౌరస్తాలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి అసెంబ్లీ ముట్టడికి ర్యాలీగా బయల్దేరగా, పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఆశావర్కర్లు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరగడంతో ధర్నాచౌక్ పరిసరాల్లో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దశలవారీగా ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది ఆశావర్కర్లను పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేసి నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు టి. విజయలక్ష్మి మాట్లాడుతూ.. అరెస్టులతో తమ పోరాటాలను అడ్డుకోలేరని, డిమాండ్లు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు

INDIAN INSTITUTE OF TECHNOLOGY TIRUPATI
भारतीय प्रौद्योगिकी संस्थान तिरुपति
TIRUPATI Yerpedu – Venkatagiri Road, Yerpedu Post, Tirupati District, A.P - 517619

Advertisement No. IITT/STAFFREC/01/2026 31-08-2026

Indian Institute of Technology Tirupati, an Institute of National Importance invites **Online applications** for the following Non-Teaching position(s) on direct recruitment:

1. Superintending Engineer (Direct Recruitment/Deputation), 2. Senior Technical Officer, 3. Assistant Registrar, 4. Counsellor, 5. Security Officer, 6. Hindi Translator, 7. Junior Technical Superintendent, 8. Junior Technician.

Eligibility Criteria, Age, Category, Qualification & Experience, instructions to the candidates, and other details are available in the IIT Tirupati Recruitment portal at https://iittp.ac.in/recruitment. Candidates with requisite qualifications and experience may apply online.

Starting Date for applying online: 31-08-2026.
Closing date for applying online: 30-09-2026 up to 05.00 pm.

Registrar

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया Central Bank of India | BOBCAPS TRUST I INNOVATION I EXCELLENCE (A wholly owned subsidiary of Bank of Baroda)

స్విస్ ఛాలెంజ్ పద్ధతి ద్వారా అనుమతించబడిన బదిలీదారులకు మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ షుగర్ లిమిటెడ్ & మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ ("NSL") ఖాతాలలో ఉన్న ఈక్విటీ ఎక్స్‌పోజర్ బదిలీ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ ("EOI") కోరుతూ ప్రకటన

RBI (కమర్షియల్ బ్యాంక్ – ట్రాన్స్‌ఫర్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ క్రెడిట్ రిస్క్) ఆదేశాలు, 2025 ('RBI ఆదేశాలు') మరియు ఎప్పటికప్పుడు సవరించబడినవి మరియు లెండర్ల ఇంటర్నల్ బోర్డు ద్వారా ఆమోదించబడిన లెండర్స్‌కు వీటితో సహా, కానీ వీటికి మాత్రమే పరిమితం కాని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ('RBI') జారీ చేసిన నియంత్రణ మార్గదర్శకాలకు అనుగుణంగా, యోగ్యత పొందిన ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు లేదా ఇతర అనుమతించబడిన సంస్థలు (సమగ్రంగా అనుమతించబడిన బదిలీదారులుగా పేర్కొనబడతాయి)కు స్విస్ ఛాలెంజ్ పద్ధతి ద్వారా **మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ షుగర్ లిమిటెడ్ మరియు మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ (సమగ్రంగా 'NSL'గా పేర్కొన బడతాయి)** ఖాతాలలో ఈక్విటీ ఎక్స్‌పోజర్ యొక్క బదిలీకి సంబంధించిన బిడ్ ప్రక్రియ మరియు ఇతర విషయాలపై సహాయం చేయుట మరియు సూచించడం కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **('CBoI' లేదా 'బ్యాంక్')** ద్వారా BOB క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ **('BOBCAPS' లేదా 'ప్రాసెస్ అడ్వైజర్')**కు బాధ్యత అప్పగించబడినది.
CBoI తరఫున BOBCAPS వారు అమ్మకం/ బదిలీ ద్వారా ఈక్విటీ ఎక్స్‌పోజర్ పొందేందుకు అనుమతించబడిన బదిలీదారుల నుండి ఆసక్తివ్యక్తీకరణ **('EOI')** కోరుతున్నారు. బ్యాంక్ **'పూర్తి నగదు'** ప్రాతిపదికన స్విస్ ఛాలెంజ్ పద్ధతిని చేపట్టాలని ప్రతిపాదిస్తోంది. చేతిలో ఉన్న ప్రస్తుత ఆఫర్ ('యాంకర్ బిడ్'పై బ్యాంక్ ద్వారా ఏదైనా ప్రాతినిధ్యం, వారంటీ లేదా నష్టపరిహారం లేకుండా **" ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **" అక్కడ ఏముంటే అదే"** మరియు **"ఎటువంటి అవలంబనా లేని"** ప్రాతిపదికన ఈక్విటీ ఎక్స్‌పోజర్ అమ్మకం/ బదిలీ ఉంటుంది. యాంకర్ బిడ్‌పై **"స్విస్ ఛాలెంజ్ పద్ధతి"** క్రింద వేలం నిర్వహించబడుతోంది, యాంకర్ బిడ్డర్ బిడ్ ప్రాసెస్ డాక్యుమెంట్ **('BPD')**లో నిర్దేశించిన విధంగా నిర్దిష్ట ప్రాధాన్యత హక్కులు ఉంటాయి మరియు తదుపరి రైట్ ఆఫ్ ఫస్ట్ రెఫ్యూజల్**('ROFR')** క్రింద అత్యధిక బిడ్‌కు సమానమైన బిడ్ వేసే హక్కు కూడా ఉంటుంది.
బ్యాంక్ తరఫున BOBCAPS వారు ఎన్ఎస్ఎల్ ఖాతాలపై సదరు రుణాలలో ఉత్పన్నమయ్యే ఈక్విటీ ఎక్స్‌పోజర్ అమ్మకం/ బదిలీ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ **('EOI')** కోరుతున్నారు.

EOI దాఖలుకు చివరి తేదీ	సెప్టెంబర్ 11, 2026న సా. 05:00 గం. వరకు
డ్యూ డిలిజెన్స్ కోసం ఫిజికల్ డేటా రూమ్‌కు ప్రవేశం	సెప్టెంబర్ 11, 2026 నుండి సెప్టెంబర్ 25, 2026న సా. 05:00 గం. వరకు
యాంకర్ బిడ్డర్ నుండి అందిన ఆఫర్	INR 18.50 కోట్లు (రూపాయలు: పద్దెనిమిది కోట్ల యాభై లక్షలు మాత్రమే)
రిఫండబుల్ పార్టిసిపేషన్ ఫీ (ఆర్‌పిఎఫ్)	INR 1.00 కోటి (రూపాయలు: ఒక కోటి మాత్రమే)
యాంకర్ బిడ్ యొక్క కనీస మార్క్ అప్ @~ 5.41%	INR 1.00 కోటి (రూపాయలు: ఒక కోటి మాత్రమే)
బిడ్డింగ్ ప్రారంభ ధర	INR 19.50 కోట్లు (రూపాయలు: పంతొమ్మిది కోట్ల యాభై లక్షలు మాత్రమే)
బిడ్ పెరుగుదల మొత్తం (బిడ్ గుణకం)	కనీసం INR 1.00 కోటి (రూపాయలు: ఒక కోటి మాత్రమే) & దానిపై గుణాంకాలు
స్విస్ ఛాలెంజ్ క్రింద వేలం తేది	సెప్టెంబర్ 28, 2026
అత్యధిక బిడ్డర్ ద్వారా బయానా (EMD)	అత్యధిక బిడ్డర్ ద్వారా దాఖలు చేసిన బిడ్ విలువలో 10%

* వివరమైన సమాచారం కొరకు, ఆసక్తిగల బిడ్డర్లు ప్రాసెస్ అడ్వైజర్ వెబ్‌సైట్ **www.bobcaps.in/tenders** మరియు బ్యాంక్ వెబ్‌సైట్ **www.centralbank.bank.in/en/public-notices** ను కూడా దర్శించవచ్చు. ఏవైనా సందేహాల నివృత్తి కోసం, ఈ దిగువ వారిని సంప్రదించండి:

సంప్రదించవలసిన వ్యక్తి	టెలిఫోన్ నం.	ఇ-మెయిల్ ఐడి
శ్రీ ఆశిష్ శ్రీవత్సవ DGM, CBoI	+91 7506982250	dgmrecovery2@centralbank.bank.in
శ్రీ మ్రిగాంక్ ఝా AGM, CBoI	+91 9161538666	agmarcsales@centralbank.bank.in
శ్రీ వసీమ్ షేక్ AVP-BOBCAPS	+91 8976771242	projecttextile@bobcaps.in
కుమారి మైత్రి సేత్ మేనేజర్– BOBCAPS	+91 9867939303	

గమనిక: ఈ ప్రకటనలో పేర్కొన్న బిడ్ ప్రక్రియ బ్యాంక్ యొక్క సమర్థ అధికారి తుది ఆమోదానికి లోబడి ఉంటుందని గమనించగలరు. CBoI/BOBCAPS (బ్యాంక్ ఆదేశాల మేరకు) ఎటువంటి కారణం చెప్పకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా బిడ్ ప్రక్రియను రద్దు చేయడానికి లేదా సవరించడానికి మరియు/లేదా షార్ట్‌లిస్ట్ చేయబడిన అర్హులైన బిడ్డర్లను అనర్హులుగా ప్రకటించడానికి హక్కును కలిగి ఉంటుంది. ఇది ఆఫర్ డాక్యుమెంట్ కాదు మరియు ఇందులో ఉన్న ఏదీ కూడా ఏదైనా అప్పు/ఆస్తిని విక్రయించడానికి కట్టుబడి ఉండే ఆఫర్‌గా లేదా నిబద్ధతగా పరిగణించబడదు. దరఖాస్తుదారులు ఏవైనా సందేహాల/సవరణల/గడువు పొడిగింపుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను క్రమం తప్పకుండా దర్శించవలెను. బ్యాంకు ఎటువంటి కారణాలు తెలుపకుండా లేదా కేటాయించకుండా, ఎటువంటి బాధ్యత లేదా ఖర్చులను స్వీకరించకుండా, ఏ సమయంలోనైనా, ఈ ఆహ్వానాన్ని, దానిలోని కాలపరిమితులు లేదా ప్రక్రియతో సహా సవరించడానికి మరియు/లేదా రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటుంది. అటువంటి సవరణ ఏదైనా పైన పేర్కొన్న వెబ్‌సైట్లు/వర్చువల్ డేటా రూమ్‌లో అందుబాటులో ఉంటుంది లేదా షార్ట్‌లిస్ట్ చేయబడిన అర్హతగల బిడ్డర్లతో ఇమెయిల్ ద్వారా పంచుకోబడుతుంది. అటువంటి మార్పుల గురించి షార్ట్‌లిస్ట్ చేయబడిన అర్హతగల బిడ్డర్లు ఎప్పటికప్పుడు తెలుసుకోడంలో విఫలమైతే, దానికి BOBCAPS లేదా బ్యాంకు బాధ్యత వహించదు.

సం/-
ప్రదేశం: ముంబై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM & రికవరీ, HO, ముంబై తరఫున
తేదీ: సెప్టెంబర్ 9, 2026 BOBCAPS, ప్రాసెస్ అడ్వైజర్ ద్వారా జారీ చేయబడినది

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया Central Bank of India | BOBCAPS TRUST I INNOVATION I EXCELLENCE (A wholly owned subsidiary of Bank of Baroda)

స్విస్ ఛాలెంజ్ పద్ధతి ద్వారా అనుమతించబడిన బదిలీదారులకు మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ షుగర్ లిమిటెడ్ & మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ ("NSL") ఖాతాలలో ఉన్న ఈక్విటీ ఎక్స్‌పోజర్ బదిలీ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ ("EOI") కోరుతూ ప్రకటన

RBI (కమర్షియల్ బ్యాంక్ – ట్రాన్స్‌ఫర్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ క్రెడిట్ రిస్క్) ఆదేశాలు, 2025 ('RBI ఆదేశాలు') మరియు ఎప్పటికప్పుడు సవరించబడినవి మరియు లెండర్ల ఇంటర్నల్ బోర్డు ద్వారా ఆమోదించబడిన లెండర్స్‌కు వీటితో సహా, కానీ వీటికి మాత్రమే పరిమితం కాని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ('RBI') జారీ చేసిన నియంత్రణ మార్గదర్శకాలకు అనుగుణంగా, యోగ్యత పొందిన ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లు లేదా ఇతర అనుమతించబడిన సంస్థలు (సమగ్రంగా అనుమతించబడిన బదిలీదారులుగా పేర్కొనబడతాయి)కు స్విస్ ఛాలెంజ్ పద్ధతి ద్వారా **మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ షుగర్ లిమిటెడ్ మరియు మెస్సర్స్ ఎన్.ఎస్.ఎల్ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ (సమగ్రంగా 'NSL'గా పేర్కొన బడతాయి)** ఖాతాలలో ఈక్విటీ ఎక్స్‌పోజర్ యొక్క బదిలీకి సంబంధించిన బిడ్ ప్రక్రియ మరియు ఇతర విషయాలపై సహాయం చేయుట మరియు సూచించడం కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **('CBoI' లేదా 'బ్యాంక్')** ద్వారా BOB క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ **('BOBCAPS' లేదా 'ప్రాసెస్ అడ్వైజర్')**కు బాధ్యత అప్పగించబడినది.
CBoI తరఫున BOBCAPS వారు అమ్మకం/ బదిలీ ద్వారా ఈక్విటీ ఎక్స్‌పోజర్ పొందేందుకు అనుమతించబడిన బదిలీదారుల నుండి ఆసక్తివ్యక్తీకరణ **('EOI')** కోరుతున్నారు. బ్యాంక్ **'పూర్తి నగదు'** ప్రాతిపదికన స్విస్ ఛాలెంజ్ పద్ధతిని చేపట్టాలని ప్రతిపాదిస్తోంది. చేతిలో ఉన్న ప్రస్తుత ఆఫర్ ('యాంకర్ బిడ్'పై బ్యాంక్ ద్వారా ఏదైనా ప్రాతినిధ్యం, వారంటీ లేదా నష్టపరిహారం లేకుండా **" ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **" అక్కడ ఏముంటే అదే"** మరియు **"ఎటువంటి అవలంబనా లేని"** ప్రాతిపదికన ఈక్విటీ ఎక్స్‌పోజర్ అమ్మకం/ బదిలీ ఉంటుంది. యాంకర్ బిడ్‌పై **"స్విస్ ఛాలెంజ్ పద్ధతి"** క్రింద వేలం నిర్వహించబడుతోంది, యాంకర్ బిడ్డర్ బిడ్ ప్రాసెస్ డాక్యుమెంట్ **('BPD')**లో నిర్దేశించిన విధంగా నిర్దిష్ట ప్రాధాన్యత హక్కులు ఉంటాయి మరియు తదుపరి రైట్ ఆఫ్ ఫస్ట్ రెఫ్యూజల్**('ROFR')** క్రింద అత్యధిక బిడ్‌కు సమానమైన బిడ్ వేసే హక్కు కూడా ఉంటుంది.
బ్యాంక్ తరఫున BOBCAPS వారు ఎన్ఎస్ఎల్ ఖాతాలపై సదరు రుణాలలో ఉత్పన్నమయ్యే ఈక్విటీ ఎక్స్‌పోజర్ అమ్మకం/ బదిలీ కొరకు ఆసక్తి వ్యక్తీకరణ **('EOI')** కోరుతున్నారు.

EOI దాఖలుకు చివరి తేదీ	సెప్టెంబర్ 11, 2026న సా. 05:00 గం. వరకు
డ్యూ డిలిజెన్స్ కోసం ఫిజికల్ డేటా రూమ్‌కు ప్రవేశం	సెప్టెంబర్ 11, 2026 నుండి సెప్టెంబర్ 25, 2026న సా. 05:00 గం. వరకు
యాంకర్ బిడ్డర్ నుండి అందిన ఆఫర్	INR 53.50 కోట్లు (రూపాయలు యాభై మూడు కోట్ల యాభై లక్షలు మాత్రమే)
రిఫండబుల్ పార్టిసిపేషన్ ఫీ (ఆర్‌పిఎఫ్)	INR 1.00 కోటి (రూపాయలు ఒక కోటి మాత్రమే)
యాంకర్ బిడ్ యొక్క కనీస మార్క్ అప్ @~ 5.61%	INR 3.00 కోట్లు (రూపాయలు మూడు కోట్లు మాత్రమే)
బిడ్డింగ్ ప్రారంభ ధర	INR 56.50 కోట్లు (రూపాయలు యాభై ఆరు కోట్ల యాభై లక్షలు మాత్రమే)
బిడ్ పెరుగుదల మొత్తం (బిడ్ గుణకం)	కనీసం INR 1.00 కోటి (రూపాయలు: ఒక కోటి మాత్రమే) & దానిపై గుణాంకాలు
స్విస్ ఛాలెంజ్ క్రింద వేలం తేది	సెప్టెంబర్ 28, 2026
అత్యధిక బిడ్డర్ ద్వారా బయానా (EMD)	అత్యధిక బిడ్డర్ ద్వారా దాఖలు చేసిన బిడ్ విలువలో 10%

* వివరమైన సమాచారం కొరకు, ఆసక్తిగల బిడ్డర్లు ప్రాసెస్ అడ్వైజర్ వెబ్‌సైట్ **www.bobcaps.in/tenders** మరియు బ్యాంక్ వెబ్‌సైట్ **www.centralbank.bank.in/en/public-notices** ను కూడా దర్శించవచ్చు. ఏవైనా సందేహాల నివృత్తి కోసం, ఈ దిగువ వారిని సంప్రదించండి:

సంప్రదించవలసిన వ్యక్తి	టెలిఫోన్ నం.	ఇ-మెయిల్ ఐడి
శ్రీ ఆశిష్ శ్రీవత్సవ DGM, CBoI	+91 7506982250	dgmrecovery2@centralbank.bank.in
శ్రీ మ్రిగాంక్ ఝా AGM, CBoI	+91 9161538666	agmarcsales@centralbank.bank.in
శ్రీ వసీమ్ షేక్ AVP-BOBCAPS	+91 8976771242	projecttextile@bobcaps.in
కుమారి మైత్రి సేత్ మేనేజర్– BOBCAPS	+91 9867939303	

గమనిక: ఈ ప్రకటనలో పేర్కొన్న బిడ్ ప్రక్రియ బ్యాంక్ యొక్క సమర్థ అధికారి తుది ఆమోదానికి లోబడి ఉంటుందని గమనించగలరు. CBoI/BOBCAPS (బ్యాంక్ ఆదేశాల మేరకు) ఎటువంటి కారణం చెప్పకుండా మరియు ఎటువంటి బాధ్యత లేకుండా బిడ్ ప్రక్రియను రద్దు చేయడానికి లేదా సవరించడానికి మరియు/లేదా షార్ట్‌లిస్ట్ చేయబడిన అర్హులైన బిడ్డర్లను అనర్హులుగా ప్రకటించడానికి హక్కును కలిగి ఉంటుంది. ఇది ఆఫర్ డాక్యుమెంట్ కాదు మరియు ఇందులో ఉన్న ఏదీ కూడా ఏదైనా అప్పు/ఆస్తిని విక్రయించడానికి కట్టుబడి ఉండే ఆఫర్‌గా లేదా నిబద్ధతగా పరిగణించబడదు. దరఖాస్తుదారులు ఏవైనా సందేహాల/సవరణల/గడువు పొడిగింపుల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను క్రమం తప్పకుండా దర్శించవలెను. బ్యాంకు ఎటువంటి కారణాలు తెలుపకుండా లేదా కేటాయించకుండా, ఎటువంటి బాధ్యత లేదా ఖర్చులను స్వీకరించకుండా, ఏ సమయంలోనైనా, ఈ ఆహ్వానాన్ని, దానిలోని కాలపరిమితులు లేదా ప్రక్రియతో సహా సవరించడానికి మరియు/లేదా రద్దు చేయడానికి హక్కును కలిగి ఉంటుంది. అటువంటి సవరణ ఏదైనా పైన పేర్కొన్న వెబ్‌సైట్లు/వర్చువల్ డేటా రూమ్‌లో అందుబాటులో ఉంటుంది లేదా షార్ట్‌లిస్ట్ చేయబడిన అర్హతగల బిడ్డర్లతో ఇమెయిల్ ద్వారా పంచుకోబడుతుంది. అటువంటి మార్పుల గురించి షార్ట్‌లిస్ట్ చేయబడిన అర్హతగల బిడ్డర్లు ఎప్పటికప్పుడు తెలుసుకోడంలో విఫలమైతే, దానికి BOBCAPS లేదా బ్యాంకు బాధ్యత వహించదు.

సం/-
ప్రదేశం: ముంబై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM & రికవరీ, HO, ముంబై తరఫున
తేదీ: సెప్టెంబర్ 9, 2026 BOBCAPS, ప్రాసెస్ అడ్వైజర్ ద్వారా జారీ చేయబడినది